సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో..
ఖమ్మం రూరల్, కల్లూరు రూరల్, ఏన్కూర్
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




బుధవారం 5, ఫిబ్రవరి 2025 8 పేజీలు



- యాత్రికులను ఆకర్షించేలా పాలేరు లేక్ పార్క్ వద్ద పనులు చేపట్టాలి
- పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు
- పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

# చారిత్రక ఆనవాళ్ళు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఫిబ్రవరి -04 : జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. 2వ పేజీలో...



# బాలల రక్షణకే బాల రక్షా భవన్

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) - బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ప్రకాష్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్షా భవన్ ను ఆయన పరిశీలించారు. బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయానికి అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని అన్నారు. మహిళా,శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినాను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షాభవన్‌లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, 2వ పేజీలో...

# కాంగ్రెస్‌ది మొత్తం బోగస్ సర్వేనే..

- 51% ఉన్న బీసీ జనాభా 46% ఎట్లా అయింది ?
- కాంగ్రెస్ ఎమ్మెల్సీనే సర్వే రిపోర్ట్‌ను తగలబెట్టమనడం అందుకు నిదర్శనం
- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ చేపట్టింది మొత్తం బోగస్ సర్వేనే అని, సర్వేల పేరుతో ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారు తప్ప ప్రజలకు ఒరిగిందేమీలేదని, నాడు సమగ్ర కుటుంబ సర్వేలో 51% ఉన్న బీసీ జనాభా 46% ఎట్లా అయిందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీనే సర్వే రిపోర్ట్‌ను తగలబెట్టమనడం అందుకు నిదర్శనమని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తరనుకుంటే కామన్‌సెన్స్ లేకుండా మాట్లడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ జనాభాపై మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2వ పేజీలో...





# మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్యార్థినులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్‌ను కలిసిన మహిళా ప్రాంగణం విద్యార్థినులు





2లో

ఖమ్మం, ఫిబ్రవరి -4: ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసారు.రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

# బాలల రక్షణకే బాల రక్షా భవన్

మొదటి పేజీ తరువాయి



జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్, చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందు బాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ భారతీయ రాణి, డిసిడిఓ హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, సాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది మొత్తం బోగస్ సర్వేనే..

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలకు నమ్మకం లేదన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుంటే, రేవంత్ రెడ్డి ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారని, 57 రకాల వివరాలను ఎలా ఇస్తాం ? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం ? అంటూ మాట్లాడారని, కానీ నేడు ముఖ్యమంత్రి అయ్యాక బోగస్ సర్వేలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42% రిజర్వేషన్ అమలు చేయడానికి ఈ ప్రత్యేక శాసనసభ సమావేశాల్లో బిల్లు ఏమైనా తెస్తున్నారేమో అని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులు అనుకున్నారని, కానీ ఆనాటి సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 1 కోటి 85 లక్షల 61 వేల 856 అంటే 51%, ముస్లిం బీసీల 10% కూడా కలిపితే, మొత్తం బీసీల సంఖ్య 61% ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేతో రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు 51% ఉన్న బీసీ జనాభా 46% ఎట్లా అయిందని, 1 కోటి 64 లక్షలకు బీసీ జనాభా ఎలా తగ్గిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీనే సర్వే రిపోర్ట్‌ను తగలబెట్టండి అని ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు అద్దం పడుతోందని, ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధితెచ్చుకుని మాట్లాడాలని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హితవు పలికారు.

# మహిళా ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.వి.హెచ్.డబ్ల్యు (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చుహావిద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యు మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి, 6వ, 8వ, 10వ ర్యాంకు విద్యార్థినిలు జె.పావని, ఎం.శ్రావణి, డి.సంధ్యావిక, బి.కల్పన లను, అలాగే రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినులు మనీలా, ప్రమీల రాణి, బి.రచన, పి.శాంతి ప్రియ, బి.శిరీష, బి.ఇందు, జె. ఎస్తేరు, డి.సాయి కుమారి, ఆర్. శైలజ లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు ఉన్నారు.

# చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు.బౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు. ప్రపంచంలోని ఏథెన్స్ లోని పార్థినన్, ఈజిప్ట్ కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్ కు చర్యలు చేపట్టాలని, కాటేజీ ల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు. ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురావస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు స్మృతి వనాన్ని పరిశీలించిన పిసిసిఎఫ్ క్యాంప







## పర్యాటక కేంద్రంగా స్మృతి వనాన్ని తీర్చిదిద్దాలి

## ఆయన సేవలు అటవీ సిబ్బందికి తెలిసేలా ఏర్పాట్లు చేయాలి

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** చలమల శ్రీనివాసరావు స్మృతి వనాన్ని మంగళవారం (పిసిసిఎఫ్) రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ క్యాంప సందర్శించారు. ముందుగా కనకగిరి గుడ్డల్లో ఏర్పాటవుతున్న పర్యాటక కేంద్రాన్ని, పులిగుండాల ప్రాజెక్టుని, సందర్శించిన అనంతరం తిరుగు ప్రయాణంలో బెండాలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఏర్పాటుచేసిన రేంజర్ చలమల శ్రీనివాసరావు స్మృతి వనాన్ని ఆమె సందర్శించారు. స్మృతి వనం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆయన స్మారక స్తూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన జ్ఞాపకాలను, అటవీ సంరక్షణలో ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మృతి వనంలో ఏర్పాటు చేసిన మొక్కలను పూర్తిస్థాయిలో సంరక్షించాలన్నారు. శ్రీనివాసరావు చేసిన కృషి, ఆయన అటవీ సంరక్షణపై తీసుకున్న చర్యలు, నేటి ఫారెస్ట్ అధికారులకు తెలిసేలా స్మృతి వనంలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ స్మృతి వనం పర్యాటకులకు ఆకర్షించే విధంగా తయారు చేయాలని స్థానిక ఫారెస్ట్ సిబ్బందికి సూచించారు. పోడు పేరుతో అడవులను నరికితే ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించొద్దన్నారు. రాబోయే తరానికి అడవులు జీవనాధారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎఫ్ డాక్టర్ భీమా నాయక్ ఐఎఫ్ఎస్, ఖమ్మం భద్రాద్రి డిఎఫ్ఓలు సిద్ధార్థ విక్రం సింగ్, కృష్ణ గౌడ్, కొత్తగూడెం ఎఫ్డిఓ కోటేశ్వరరావు, చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి చాట్ల ఎల్లయ్య, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల పొట్ట కొడితే చూస్తూ ఊరుకోం...

## సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్

## జీతాలు తగ్గిస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయం వెనక్కు తీసుకోవాలి

## కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపిన సీఐటీయూ




**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** సీఐటీయూ, కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా ప్రతి నెల రూ 12,500లు ఫిక్స్డ్ వేతనం ఇస్తున్నారని, అయిన కూడా రోజంతా కష్ట పడి పనిచేస్తూ, గ్రామాలన్నీ శుభ్రత గా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ , గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికులకు చాలి చాలని వేతనాలు సరిపోక జీవితాలను వెళ్లదీస్తున్న వారికి అధికారులు అండగా ఉండకుండా గత నెల నుండి పాలకవర్గం లేదు అనే తప్పుడు నిర్ణయాలతో జీతాలు తగ్గిస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు.మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో ఉన్న ఆరు పంచాయితీ ల కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి , సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ నాయకులు లిక్కి బాలరాజు, భూక్యా రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా భూక్యా రమేష్ మాట్లాడుతూ కార్మికుల సమ్మె కు మద్దతు సంపూర్ణంగా ఉంటుందని, దశల వారీగా ఉద్యమాలు చేస్తున్నామని తెలిపారు. అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదన్నారు. చాలి చాలని వేతనాలు అమలు చేస్త ప్రతిఘటన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# త్రిష మరింత ఎత్తుకు ఎదగాలి





### ప్రపంచ వేదికలో సత్తా చాటడం గర్వకారణం

### సిపిఐ ఆధ్వర్యంలో అభినందన సభ..

**భద్రాచలం సూర్య(మేజర్‌న్యూస్)–** భద్రాచలం ముద్దుబిడ్డ, ప్రపంచ అండర్ 19 క్రికెట్ కప్ విజేత గొంగడి త్రిష మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి జాతీయ మహిళా ప్రధాన క్రికెట్ జట్టుకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు కంభంమెట్టు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో పుట్టి పెరిగి తండ్రి రామిరెడ్డి అడుగుజాడలలో క్రికెట్ వానమాలు నేర్చుకొని జాతీయస్థాయికి త్రిష ఎదగడం భద్రాచలానికే కాకుండా తెలంగాణకే గర్వకారణం అని అన్నారు. భారత్ అండర్ – 19 జాతీయ జట్టులో శతకం బాది, ఫైనల్ మ్యాచ్ లో కీలక 3 వికెట్లు తీసి జట్టు విజయానికి, ప్రపంచ కప్పు కైవసం చేసుకోవడానికి పాట పడింది అని, సిరీస్, టోర్నీ సాధించింది ఈ దేశం ఆమె వైపు చూసేలా సత్తా చాటిందని చెప్పారు. ఇక్కడ మా కళ్ళముందే బుడిబుడి అడుగులతో నడిచిన త్రిష ప్రపంచ వేదిక పైకి వేగంగా అడుగులు వేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, రాబోయే రోజుల్లో భారత ప్రధాన జట్టులో చోటు సాధించి, ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ నాయుడు, మారెడ్డి శివాజీ, శోభన్, సాయి, మహేష్, త్రిమూర్తులు, కొండబాబు, గంగాధర్, సాయిరాం, విజయ్ కుమార్, మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ మహోత్సవా లకు సర్వం సిద్ధం





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 8న,భీష్మ ఏకాదశి నాడు భద్రాచలం లో శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగే విరాట్ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణ మహోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. 15 నుండి 20 వేల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనాతో నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. అందరికీ ఉచితంగా విష్ణుసహస్రనామ స్తోత్ర పుస్తకాలు అందచేస్తారు. పారాయణం పూర్తి అయ్యాక ప్రసాదం పంపిణీ చేస్తారు.గ్రౌండ్ లో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం కమిటీ పర్యవేక్షించింది. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ మురళీకృష్ణమాచార్యులు, వేంకటా చార్యులు, అల్లం నాగేశ్వరరావు,చక్రవర్తి ,కమలకుమారి, చారుగుళ్ల శ్రీనివాస్ , తాళ్లపూడి రాము ,భద్రమారుతి నాగేశ్వరావు, సీతామహాలక్ష్మి,చిట్టే లలిత, వనజమణి పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అవగాహన అవసరం

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు నందు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలు దేశాలలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న వ్యాధులలో క్యాన్సర్ ఒకటని, మానవుని జీవితాన్ని, అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నదని, నేటి ఆధునిక యుగంలో వాతావరణం లో సంభవించే పలు రకాల రసాయన వ్యర్థాల వల్ల భూమి కలుషితం కావడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని, కావున ప్రతి ఒక్కరికి తమ ఆరోగ్యం పై అవగాహన ఉండాలని ఈ విషయాలపై తమ తల్లిదండ్రులలో కలసి చర్చించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా హాజరైన కళాశాల జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్యాన్సర్ అనేది మానవ శరీరంలోని కణజాలం అవిచ్ఛిన్నంగా పెరుగుదలకు ఈ భూమి మీద అనేక కారకాలు కారణమవుతున్నాయని మొదటి దశలో క్యాన్సర్ గుర్తించినట్లయితే ప్రాణాపాయం తప్పుతుందని,మన జీవనశైలి,ఆహారపు అలవాట్లు, ప్రస్తుతం వినియోగించినటువంటి ప్లాస్టిక్ వంటి పదార్థాలే ఈ క్యాన్సర్కు సంకేతంగా మారుతుందని , ఈ క్యాన్సర్ నివారణ కార్యక్రమాలు ప్రజలందరినీ చైతన్యవంతం చేయాల్సినటువంటి బాధ్యత విద్యావంతుల పైన ఉందని విద్యావంతుడైన ప్రతి వ్యక్తి కూడా క్యాన్సర్ ను తమ చుట్టూ ఉన్న వ్యక్తులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు టి రాజు, టి ప్రభాకర్ రావు , డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరావు, పి కృష్ణవేణి,డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, జి శేఖర్,బి సరిత,టి సురేందర్, ఎస్ ఈశ్వర్, డాక్టర్ ఎమ్ రాజు, డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, పి లక్ష్మణరావు, వై సుజాత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు

### జి ఎం కృష్ణయ్య



**ఇల్లెందు, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి యజమాన్యం నిర్ణయించిన లక్ష్యాన్ని ఇల్లందు ఏరియా సాధించినందుకు ఉద్యోగులకు ప్రోత్సాహ బహుమతులు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య తెలిపారు. స్థానిక జి. యం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్దేశిచి మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరంలో 72.00 మిట్రిక్ టన్నులుగా నిర్ణయించడం జరిగిందని, జనవరి, 2025 వరకు సాధించిన లక్ష్యం 57.59 మిట్రిక్ టన్నులు కాగా, లక్ష్యం 3.86 మిట్రిక్ టన్నుల లోటు ఉంది. మిగిలిన రెండు నెలల 01.02.2025 నుండి 31.03.2025 వరకు ఇంకా 18.27 మిట్రిక్ టన్నులు సాధించాల్సి ఉంది. నెలవారీ బొగ్గు రవాణా లక్ష్యం గా హాజరు శాతం పెంచుకుంటు,లక్ష్యసాధన ఆధారంగా ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వలని సింగరేణి యాజమన్యం నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

# మిర్చి రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

### మిర్చి క్వింటాకు 25 వేలు ధర ప్రకటించాలి

### మద్దతు ధర లేక నష్టాల్లో మిర్చి రైతులు

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నరేంద్రకుమార్ డిమాండ్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మిర్చి పంట క్వింటాకు రూ 25వేల మద్దతు ధర ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేసారు. మండలంలోని పాపకొల్లు లో యాసా రోశయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘ సమావేశంలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గడచిన రెండేళ్లుగా చీడపీడలు, తెగుళ్లతో దెబ్బతిన్న మిర్చి రైతులు ఈ సంవత్సరం మిర్చి ధరలు కనిష్ట స్థాయికి పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితులలోకి నెట్టి వేయబడ్డారని అన్నారు. గత సంవత్సరం మిర్చి కోత దశలో క్వింటాకు రూ 21 వేల ధర పలుకగా, ప్రస్తుతం రూ 14 వేల దిగువ స్థాయికి పడిపోయిందని పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో వ్యాపారులు క్వింటాకు పదివేల నుంచి 12 వేలకు మించి ధర పెట్టడం లేదని దీనితో మిర్చి రైతాంగం ఒకవైపు పెరిగిన పెట్టుబడులు మరోవైపు తగ్గిన దిగుబడులు ఇంకోవైపు పాతాళానికి పడిపోయిన మిర్చి ధరతో అప్పుల బారిన పడిన రైతాంగం ఆత్మహత్యలే శరణ్యమనే పరిస్థితుల్లోకి వెళ్తున్నారనిఆవేదన వ్యక్తం చేసారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్వింటాకు రూ 5వేలు బోనస్ ఇవ్వాలని తద్వారా దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని ఆదుకున్నావారువుతారని చంద్ర నరేంద్ర కుమార్ తెలిపారు. ఈ సమావేశం నాయకులు వూడల సుధాకర్, అప్పికట్ల శ్రీనివాసరావు,కొట్టె నరసింహారావు ,బ్రహ్మారావు,అప్పికట్ల సతీష్, వేణు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాన్గౌలి బైక్ ర్యాలీలో ఖాజా గౌస్ మొయినుద్దీన్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** త్వరలో జరగనున్న నాన్గౌలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంగళవారం నాడు నాంగోలి పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీలో ఢిల్లీ అసెంబ్లీ కో అబ్జర్వర్ మహమ్మద్ ఖాజా గౌస్ మోహినుద్దీన్ పాల్గొన్నారు. నాంగోలి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ పదివేల ద్విచక్ర వాహనాలతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి రోహిత్ చౌదరి, ఏఐసీసీ నాయకులు పాల్గొన్నారని గౌస్ మొయినుద్దీన్ తెలిపారు.

# ప్రజలలో బిఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసే అక్రమ అరెస్టులు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసే నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్నారని ముందస్తు అరెస్టులు చేశారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఏ ఎన్నికలొచ్చినా ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తిరుకొల్లూరి రాము, గడ్డం వీరన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం అధ్యక్షులు గంగాధరి ప్రమోద్ ఉన్నారు.



# ఎంపీ కేసీ వేణుగోపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు

**సుజాతనగర్,సూర్య (మేజర్‌న్యూస్)–** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కెసి వేణుగోపాల్ కు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం బిఆర్ఎస్




**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) –** ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి సమయంలో బిఆర్ఎస్ నాయకులను బలవంతంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ఇది ముమ్మాటికి అప్రజాస్వామిక పాలనే నని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆరోపించారు.మంగళవారం అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ సోమవారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో వారిని విడిచి పెట్టారు. దీనిపై బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పోలీసు వారిని అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నదని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తుందని. ఇది ముమ్మాటికి రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి అక్రమ అరెస్టులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మేడా మోహన్ రావు, చంద్రగొండ పట్టణ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా అధ్యక్షుడు వంకాయలపాటి బాబురావు, ఉన్నారు.

# సప్లిమెంటరీ ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

### మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ బయ్యారపు అశోక్



**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)–** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల పరిధిలో ఉన్న 14 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సప్లమెంటరీ ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ లిస్ట్ లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు.అనంతరం వారందరికీ సప్లమెంటరీ ఓటర్ల జాబితాను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ లిస్టు విడుదల చేయడం జరిగిందన్నారు ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే స్థానిక బిఎల్ఓ లకు, లేదా పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాన్, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, టిడిపి, సిపిఎం, సిపిఐ, పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కొడకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, దారం గోవిందరెడ్డి, నల్లమోతు రఘుపతిరావు, వారాధి సత్యనారాయణ, కొదుమూరి సత్యనారాయణ, పెద్దిని వేణు, రాంపండు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసు లో ముగ్గురు నిందితులకు కఠిన కారాగార శిక్ష




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** గంజాయి కేసులో 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ (ఎఫ్.ఏ.సి.స్పెషల్ జడ్జి ఫర్ ఎన్.డి.పి. ఎస్.మొదటి అదనపు జిల్లా జడ్జి )పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ జి.ప్రవీణ్ కుమార్ 2019 నవంబర్ 11న టేకులపల్లి సెంటర్లో వాహన తనిఖీ చేస్తుండగా మహబూబాబాద్ కు చెందిన గూడూరు మండలం చెందిన భూక్య రాము, బోడా సుమన్, నల్గొండ జిల్లా నార్కెట్పల్లి పల్లిపాడుకు చెందిన బొంతు శంకరయ్య పసుపు రంగు గల టిఆర్ నెంబర్ గల ఆటో ను టేకులపల్లి బోడు కు వెళ్లేసెంటర్ లో ఆపి పరిశీలించగా అట్టి ఆటోలో గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని వాటి బరువు 31 కేజీ 165 గ్రాములు వాటి విలువ రూ 4 లక్షల 67,470లు కలిగి ఉన్నదని టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరము అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రాజు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. కోర్టులో ఐదుగురు సాక్షుల విచారణ అనంతరము పై ముగ్గురిపై నేరము రుజువు కాగా, మనిషి ఒక్కంటికి పది సంవత్సరాల కఠిన కారగార శిక్ష, ఒక్కొక్కరికి రూ 1లక్ష జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాస్యూషన్ స్పెషల్ ఆదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ , పి.వి.డి.లక్ష్మి లు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ (ఎస్.ఐ.)జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజాన ఆఫీసర్ ఎస్. కె.అబ్దుల్ ఘని, పిసి( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పులి రమేష్ లు సహకరించారు.

# వేసవిలో తాగునీటి సమస్య రావద్దు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్)–** వేసవిలో తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా పది రోజుల ప్రత్యేక కార్యచరణ ద్వారా తాగునీటి సరఫరాలో సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ ను ప్రత్యేక డ్రైవ్‌పై మండల స్థాయి సమావేశాలను నిర్వహించి, రోజు వారీ షెడ్యూల్‌ను రూపొందించి మండల బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవో, మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీ సెక్రెటరీ లు కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ఎక్కడైతే తాగునీటి సరఫరా లో సమస్యలు ఉన్నాయో...? వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించి తద్వారా వేసవిలో తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు . అన్ని మరమ్మత్తులు, సమస్యలను పరిష్కరించి రానున్న వేసవిలో తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ గ్రామాలలో తాగునీటి సమస్య లను టోల్ ఫ్రీ నంబర్ 18005994007 ద్వారా తెలియచేయడం వల్ల సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాజకీయ పార్టీలు సహకరించాలి






### అదనపు కలెక్టర్ విద్యా చందన

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –** భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీల్లో రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు. భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీల్లో ఓటరు జాబితా వివిధ దశల తయారీ, ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఆమె మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీలో ఓటరు జాబితా తయారు చేయడం, ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణను ఫిబ్రవరి 3 నుండి 7వ తేదీ వరకు పూర్తి చేయడంలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41,800 మంది ఓటర్లు, సారపాకలో 19044 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పులు, మార్పులు ఉంటే లిఖితపూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు గురువారం సాయంత్రంలోగా అందజేయాలని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేలాది గొంతుకలు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### మండల ఇన్చార్జి చాపలమడుగు వెంకటేశ్వర్లు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 7వ తేదీన హైదరాబాదులో తలపెట్టిన లక్ష డప్పులు వేలాది గొంతుకల మహా సంస్కృతిక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ చాపలమడుగు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఏడవ తేదీన హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేలాది గొంతుకుల మహా సంస్కృతిక సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న మాదిగలు మొత్తం ఏడవ తేదీన ప్రతి ఒక్కరు సంకలో ఒక డబ్బును, భోజనాలను, పెట్టుకొని అందరు కలిసి వాహనాలు ఏర్పాటు చేసుకొని భారీగా తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాపలమడుగు రామరాజు, ప్రసాద్, కాంపాటి పుల్లయ్య, చాపలమడుగు రాములు, కొండ్రు రవి, కాకటి నరేష్, కుక్కమూడి శ్రీనాథ్, పిడమర్తి వెంకటేశ్వర్లు, దిబ్బెందుల గోపాల్ రావు, చాపలమడుగు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో పోడు భూముల్లో 163 బోర్లు మంజూరు





### ఈ అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోండి

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రత్యేక చొరవతో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొందిన భూముల్లో నీటి బోర్లు వేసుకునేందుకు ఐటీడీఏ ద్వారా మండలానికి 163 బోర్లు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఐటీడీఏ ద్వారా మంజూరైన పత్రాన్ని చంద్రగుండ ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు వ్యవసాయదారులు సరైన నీటి వసతులు లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇదే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి ఆదివాసి గిరిజనులు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వంతో మాట్లాడి ఐటీడీఏ ద్వారా బోర్లు వేసుకునేందుకు అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. మండలంలో మంజూరైన బోర్లు వివరాలు రావికంపాడు 22, వెంకటాయ తండా 64, బాలియా తండ 12, కరిశల బోడు 4, పోకలగూడెం 11, బెండలపాడు 19, మద్దుకూరు 5, మహమ్మద్ నగర్ 8, సీతాయిగూడెం 7, తిప్పనపల్లి 11, మంజూరయ్యాయని వీటిని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంటను సందర్శించిన శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు



**వైరా టౌన్ (సూర్య న్యూస్):-** కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా కె. రవికుమార్,ఉద్యాన శాస్త్రవేత్త డా!!వి చైతన్య మండల వ్యవసాయ అధికారి శ్రీ మంజు ఖాన్ వ్యవసాయ విస్తరణ అధికారి సైదులు మండలంలోని గన్నవరం గ్రామం నందు గల ఆయిల్ పామ్ తోటలను సందర్శించి పంటను ఆశించిన చీడపీడల నివారణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల ఆయిల్ పామ్ చెట్లను మొవ్వ కుళ్ళు తెగులు ఆశించినట్లుగా గమనించడం జరిగింది.

**తెగులు యొక్క లక్షణాలు:** మొవ్వ ఆకు మొదట పసుపుపచ్చగా మారి క్రమేణా గోధుమ రంగులోకి మారుతుంది. తెగులు సోకిన మొవ్వ ఆకులు కుళ్లిపోయి క్రమేనా మొదలు నుండి వేలాడుతాయి. మొవ్వ ఆకు మొదలు లోని కణజాలం పూర్తిగా కుళ్ళడం వలన మొవ్వ ఆకును లాగినప్పుడు సులభంగా ఊడి వస్తుంది. కుళ్ళిన మొవ్వ నుండి దుర్వాసన వస్తుంది.తెగులు సోకిన మొవ్వ భాగాన్ని లాగి కుళ్ళిన భాగాన్ని తీసివేయాలి.దానిమీద కార్బెండిజమ్ 20 గ్రా.100 మి. లీ. నీటికి కలిపి పలుచటి ముద్ద లాగా చేసి పూయాలి. దీనితోపాటు దీనితో పాటు మోనోక్రోటోఫాస్ 1 మి లీ లీటర్ నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకి శుభ్రపరచిన మొవ్వ భాగంలో పూయడం వలన పురుగులు ఆశించ కుండా అరికడుతుంది.

## శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** పెనుబల్లి మండలం వి ఏం బంజర్ గ్రామంలో అన్న ఎస్పీ కాలు వద్ద కొలువై యున్న శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధి కోసం వంగ ఉదయ్ కుమార్ మృదుల దంపతులు రూ.10,016 విరాళంగా అందజేశారు. ఈ నగదు మొత్తాన్ని యారం వెంకటేశ్వరరావు కి అందజేశారు. ఉదయ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి సోము నాగబాబు, కీసరి శ్రీనివాస్ రెడ్డి,వంగా చంద్ర శేఖర్, గాయం శ్రీను, మిట్టపల్లి నరేందర్ పాల్గొన్నారు.

## నూతన ఓటర్ల జాబితా పై సమావేశం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్**

పెనుబల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా పై రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించారు. స్థానిక ఎన్నికల దృష్ట్యా నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ 2024 డిసెంబర్ 31న ముగిసింది. పెనుబల్లి మండలంలో 282 మంది కొత్తగా ఓటర్లను నమోదు చేసుకోవడం జరిగిందని ఎంపీడీవో అన్నపూర్ణ వివరించారు. ఈ నమోదు ప్రక్రియలు అభ్యంతరాలు ఉంటే తెలిపే విధంగా రాజకీయ పక్షాలను సమావేశపరిచి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఉపేంద్రయ్య, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నేతలు, పాల్గొన్నారు.

## మండలంలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి...

**-రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఆదేశించిన కొనుగోలు లేదు**

**- మండల రైతులు నిరసన...**



**వైరా టౌన్ (సూర్య న్యూస్):-**

మండల పరిధిలో విప్పలమడక,సిరిపురం గ్రామాలలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు.చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు ప్రకటించిన అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా మండలం విప్పల మడక గ్రామం లో ధాన్యం రాశులు వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు జనవరి 31 వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది చివరి తేదీ గడువు కంటే నాలుగు రోజుల ముందుగానే కొనుగోలు నిలుపుదల చేశారు అని అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు అలస్యం కావడం వల్ల వరి కోతలు జనవరి రెండవ వారం లోకూడా జరిగాయి అని అన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోలు సమస్య పై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా శాసనసభ్యులు



మాలోతు రాందాస్ నాయక్ దృష్టి కి రైతులు తీసుకువచ్చారు అని ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అధికారులను రెవెన్యూ మంత్రి అందేశించిన ధాన్యం కొనుగోలు జరగడం లేదని అన్నారు ,మరో వారం రోజులు ధాన్యం కొనుగోలు గడువు ఇచ్చినటయితే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, ఎస్ కె జానిమీయా, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటయ్య, దేవభక్తిని అర్జున్ రావు, భద్రయ్య, మురళి, సాంబశివరావు, రామారావు, పుల్లారావు, రైతులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం




**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో వైరా గర్ల్స్ హై స్కూల్ నందు 10వ తరగతి విద్యార్థినులకు 70 మందికి లయన్ మిట్టపల్లి నాగేశ్వరరావు అరుణ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని అల్పాహారం అందించారు అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాల గర్ల్స్ హై స్కూల్ నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు క్రమం తప్పకుండా లయన్స్ క్లబ్ ద్వారా అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కోశాధికారి మరికంటి రాంగోపాల్ స్కూల్ హెడ్ మాస్టర్ సిహెచ్ వి మల్లీశ్వరి టీచర్స్ గాయత్రి సరళ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభోగంగా శ్రీవారి కల్యాణం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..** అడవి మల్లెల గ్రామంలో కొలువైయున్న అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మంగళ తోరణం, గణపతి పూజ, అభిషేకం, నీరాజన మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. బ్రహ్మ శ్రీ ఊటుకూరి భార్గవ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తంగా వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాలతో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తులకు కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అలివేలు మంగ పద్మావతి సమేతంగా శ్రీవారు పల్లకీలో ఊరేగి భక్తులకు కనువిందు చేశారు. పెనుబల్లి మండలం, అడవి మల్లెల, గ్రామాలలోని భక్తులు పాల్గొని శ్రీవారి కళ్యాణాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న చలో హైదరాబాద్..

**-కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం.**

**-బడ్జెట్ ను సవరించి తెలంగాణకు అన్ని రంగాలకు నిధులు కేటాయించాలి,-ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగు మహాధర్నా జయప్రదం చేయండి.**

**- భూక్యా వీరభద్రం, మెరుగు సత్యనారాయణ.**




**వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-** కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకంగా ఉందని, తెలంగాణకు మొండి చేయి చూపించిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ బడ్జెట్ సవరించి తెలంగాణకు తగిన స్థాయిలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా వేలాది మందితో జరుగుతుందని, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ కోరారు. మంగళవారం వైరా బోడెపుడి భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం వైరా మండలం కార్యదర్శి తూము సుధాకర్ అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు బడ్జెట్లో నిధులు కోత విధించి పేదలకు పనులు దొరకకుండా చేసిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పరిశ్రమలకు ఎలాంటి నిధులు కేటాయించలేదని విమర్శించారు. విద్యా, వైద్యం ఉపాధిని పూర్తిగా విస్మరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా మెజార్టీ ప్రజలకు వ్యతిరేకంగా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగు మహాధర్నాలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం వైరా పట్టణ కార్యదర్శి గుమ్మ నరసింహారావు, షేక్ రెహానా బి, షేక్ మజీద్ బి, యనమద్ది రామకృష్ణ, ఓర్పు సీతారాములు, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయాల్సిందే

-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు ఉపాధి హామీతో లింకు పెట్టవద్దు

– సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని నిర్లక్ష్యం వహిస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేపడతామని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అన్నారు. మంగళవారం స్థానిక బోడేపుడి భవన్ నందు ఓట్ల శంకర్రావు అధ్యక్షతన సిపిఎం పార్టీ మధిర మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పథకాలు అందే విధంగా విధి విధానాలు ఉండాలి తప్ప అర్హులని తగ్గించే విధంగా నిబంధనలు పెట్టటం సరైంది కాదని అన్నారు. ఎన్నికల ముందు పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నిటిని అమలు చేయడం కోసం ఉద్యమిస్తూనే మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పార్టీ మండల కమిటీకి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీల నరసింహారావు మండల కార్యదర్శి మందా సైదులు మండల నాయకులు నాయుడు శ్రీరాములు షేక్ ఉద్దండు సాహెబ్ కుక్క మోహన్ రావు భాషనేని వెంకట నరసయ్య గౌరరాజు ధనలక్ష్మి వడ్రానపు మధు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ....

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



కెవిపిఎస్ జిల్లా క్యాలెండర్ను మండల తాసిల్దార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే లక్ష్యాలతో 1998 అక్టోబర్ రెండున ఏర్పడిన ఈ సంఘం దళిత హక్కుల కొరకు అనేక పోరాటాలు నిర్వహిస్తూ ఉన్నది ఎస్సీ ఎస్టీ జనాభా దామాషా ప్రకారం అధిక నిధులు కేటాయించి ఆయా గూడాలను అభివృద్ధి చేయాలని 2013 సంవత్సరంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించటం జరిగిందని ఆయన అన్నారు. గత 20 సంవత్సరం నుండి కెవిపిఎస్ జిల్లా క్యాలెండర్ సాంఘిక సంఘ సంస్కరణ ఉద్యమ మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగునా ఉన్న ప్రజల కొరకు వారిచేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని మనమందరం ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే ఫిబ్రవరి 16 న జరిగే పాలేరు డివిజన్ విస్తృత సమావేశానికి కూసుమంచి మండల నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు మామిడాల ఉపేందర్ మండల కార్యదర్శి గోపి జానకి రాములు ఉసికెల నాగరాజు మునగాల నవీను శైవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ కార్యకర్త గరిడేపల్లి పిచ్చయ్య మృతి

-నిబద్ధతగల కమ్యూనిస్టు కార్యకర్త పిచ్చయ్య

-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

సిపిఐ సీనియర్ కార్యకర్త మండల పరిధి మల్లవరం గ్రామానికి చెందిన గరిడేపల్లి పిచ్చయ్య (70)మృతి చెందారు.పిచ్చయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు బంధువులు తెలిపారు.పిచ్చయ్య మృతి వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి జమ్ముల జితేందర్ రెడ్డి,తాటి వెంకటేశ్వరరావు,తోట రామాంజనేయులు ,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు పిచ్చయ్య పార్థివ దేహాన్ని సందర్శించి మృత దేహం పై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు .పిచ్చయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరిడేపల్లి పిచ్చయ్య నిబద్ధతగల కమ్యూనిస్టు కార్యకర్త అని, మధిర, మల్లవరం ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రజలను పోరాటాలవైపు నడిపించారన్నారు .అయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని,అయన ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు.సిపిఐ మడుపల్లి గ్రామ శాఖ కార్యదర్శి శీలువేరు శ్రీనివాసరావు,ధర్మ తేజ, తదితరులు నివాళులర్పించారు.

# లంకపల్లిలో యుగంధర్ పుట్టినరోజు వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువ నాయకులు తుమ్మల యుగందర్ పుట్టినరోజు వేడుకలను పెనుబల్లి మండలంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. తుమ్మల యుగంధర్ లంకపల్లి గ్రామానికి విచ్చేసారు. లంకపల్లి గ్రామంలో నున్నా రామ కృష్ణ ఆధ్వర్యంలో యుగంధర్ పుట్టినరోజు వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల మధ్య యువనేత కేకుని కత్తిరించారు. లంకపల్లి, చుట్టు ప్రక్కల గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మామిళ్ళ సత్యనారాయణ, పల్లెవాడ నరసింహారావు, ఇంజమల్ల రాజా, తగరం పుల్లయ్య, మామిళ్ళ కృష్ణయ్య, షేక్ మస్తాన్ వలి, నున్న యువసేన సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాలుర లైంగిక వేధింపుల ఘటనలో ముగ్గురిపై కేసు ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 4) మండలంలోని ఒక ఆశ్రమ పాఠశాలలో బాలురపై లైంగిక వేధింపుల పాల్పడిన ఘటనలో కారేపల్లి మండలం రేలకాయలపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ భూక్య వెంకటేశ్వర్లు తో పాటు హెచ్ఎం శ్రీనివాసరావు, ఏటీడబ్ల్యూవో జహీరుద్దీన్ లపై పై కేసు నమోదైంది. రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ బీ.వెంకటేశ్వర్లు ఇటీవల ఆశ్రమ పాఠశాలలో ఉంటూ బాలురపై లైంగికంగా (హోమియో సెక్స్) వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావుకు బాధిత విద్యార్థులు పిర్యాదు చేయగా ఆయన ఏటీడబ్ల్యూవో జహీరుద్దీన్కు సమాచారం ఇచ్చారు.

దీనిపై ఏటీడబ్ల్యూవో జహీరుద్దీన్ విచారణ చేయగా విచారణ నివేదిక ఆధారంగా డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లు ను పీవో సస్పెండ్ చేశారు. డిప్యూటీ వార్డెన్పై బాధిత బాలుడి తండ్రి కారేపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లుపై కేసు నమోదైంది. ఈ లైంగిక వేధింపుల ఘటనలో పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారని ఏ2 గా హెచ్ఎం ఎన్.శ్రీనివారరావు, ఏ3గా ఏటీడబ్ల్యూవో జహీరుద్దీన్ లపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# యువ నాయకుడు యుగంధర్ పుట్టినరోజు వేడుకలు

– ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**





పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువనేత తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామరాజు తత్వంలో అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో వియ్యం బంజర్ లోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో యుగంధర్ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య కేకులు కత్తిరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా వియ్యం బంజర్ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, గూడూరు మాధవరెడ్డి, షేక్ కరిముల్లా, మోరంపూడి బాబురావు, పసుమర్తి విశ్వనాథ్, పిల్లి నవజీవన్, మేకతొట్టి కాంతయ్య, వంగా దామోదర్, దూదిపాల ప్రసాద్, కావిటి సత్యనారాయణ, వంగ నిరంజన్, భూక్యా ప్రసాద్, మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆళ్ల వెంకటేశ్వర్రావు, ఆళ్ల రాజా, బల్లి కాసులు, సురేష్ నాయక్, కర్రి కమలాకర్, వీరబోయిన ప్రకాష్, మల్లెల రాజా, గోదా చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా పులిగుండాల

– అటవీ శాఖ ఉన్నత అధికారుల పరిశీలన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**





పులిగుండాల పర్యాటక ప్రాంతంలో పి సి సి ఎఫ్ సువర్ణ, అటవీ శాఖ ఉన్నత అధికారులు పర్యటించారు. పులిగుండాల ప్రాజెక్టుని ఏకో టూరిజం లో భాగంగా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు పులిగుండాలు, హస్తల వీరన్న గుట్ట, లియోపాడ్ టవర్ ని సందర్శించి పరిశీలించారు. పులిగుండాలను ఇకో టూరిజం టూరిజం లో భాగంగా అభివృద్ధి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలంగాణ ప్రాంతంలో పులిగుండాల ముఖ్య పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ భీమా నాయక్, డిఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్ సింగ్, ఎఫ్ డి ఓ మంజుల, ఎఫ్ ఆర్ వో ఉమా, డిఆర్వో రామసింగ్, ఎఫ్బి ఓ భరత కుమార్, ఆజం అలీ, బీమా, ఎఫ్ బి ఓ ఉపేంద్రయ్య, కల్లూరు హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అక్రమ కట్టడాల కూల్చివేతలు

**సూర్యా ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై, ఇటీవల కాలంలో మున్సిపల్ కమిషనర్ కొరడా ఝులిపిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సుందరయ్య నగర్ లో గొళ్ళపాడు ఛానల్ నందు అక్రమంగా నిర్మిస్తున్నటువంటి బేస్మెంట్, పిల్లర్లు ని టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు.



# ప్రముఖ ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ సంస్థకు ఐదుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రముఖ సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ లిమిటెడు తమ కళాశాలకు చెందిన 5గురు విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత వారం హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్యాంపస్ పూల్ డ్రైవ్లో తమ విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరచారని, జిల్లాలోని అత్యధికంగా 5గురు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్లో 9 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్. ఆర్. రౌండ్లో 5 గురు అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 6 నెలల పాటు శిక్షణలో భాగంగా 3.60 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 9 లక్షల పై చిలుకు వార్షిక ఆదాయం పొందుతారని వారు తెలిపారు. 50కు పైగా అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించిన సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ లో తమ కళాశాల విద్యార్థినులు సిస్టమ్ ఇంజనీర్ గా ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన ఎంపికలలో జిల్లాలోనే అగ్రగామిగా నిలవడం పై టాస్క్ యాజమా న్యానికి ప్రత్యేక కృత్ఞతలు తెలియజేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థినులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రివేళలో రోడ్లపై తిరుగుతున్న 10 మందిపై కేసు నమోదు..

## -నగరంలో విస్తృతంగా పోలీసు తనిఖీలు..: ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పని లేకుండా అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్న 10 మంది యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమ యాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజ లకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తు లకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో, వీధుల్లో సంచరి ంచడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# నకిలీ వరి పంటతో రైతులకు తీవ్ర నష్టం

## – పరిశీలించిన వ్యవసాయ శాఖ





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
ఫిబ్రవరి 4 రఘునాథపాలెం మండలం కోయ చలక గ్రామంలో రైతులు నకిలీ విత్తనాలతో వేసిన వరి పంటను పరిశీలించి సంబంధిత కంపెనీతో, వ్యవసాయ శాస్త్రవేత్తలకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏడిఏకొంగర వెంకటేశ్వర్లు, ఏవో ఉమా మహేశ్వర్ రెడ్డి, ఏఈఓ కార్తీక్, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ తాత రఘురాం, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొంటెముక్కుల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ దీప్లా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకూరి సీతారా ములు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, మేళ్లచె రువు రాంప్రసాద్, మాజీ వార్డ్ మెంబర్లు చెరుకూరి కృష్ణారావు, మాదం శెట్టి హనుమంతరావు, అమరం అప్పారావు, బలుసుపాటి శేషయ్య గ్రామ రైతులు మాదంశెట్టి సీతారాములు, నీలం రంగయ్య, మడుపు వెంకటే శ్వర్లు, మాదాసు వెంకటేశ్వర్లు, మేళ్లచెరువు లక్ష్మీనారాయణ, చెరుకూరి వెంకటేశ్వర్లు, గమ్మిడి రమేష్ కటారి వేణు, నాగేశ్వరరావు వీరబాబు కొండయ్య తిరపయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే తప్పుడు తడకలు కాకి లెక్కలు..

## – ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ లు కల్పించాలి, – ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పులతడకగా,కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం 2011లో జరిపించిన లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3 కోట్ల 50 లక్షల 3674కాగా,2014 సమగ్ర కుటుంబ సర్వే (SKS)ప్రకారం 3 కోట్ల 68లక్షల 76వేల 544, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన సర్వేలో జనాభా 3 కోట్ల 70 లక్షల 77 వేల 544 గా నమోదయ్యిందన్నారు.పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో జరిపించిన SKS ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52% అని నిర్ధారణ కాగా,అదిప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం, 6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన చెందారు.బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక,ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలి ఆమోదించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడ ు సమాచార మిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతరకర మన్నారు.రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని ఎంపీ వద్దిరాజు మండిప డ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు.బీసీల పట్ల కాంగ్రెస్ పాలకులకు చాలా చులకన భావం నెలకొందని చెప్పడానికి మంత్రిమండలి కూర్పే ఒక ప్రబల నిదర్శనమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూ రుకాపు,యాదవ, ముది రాజ్, కుర్మలకు మంత్రివర్గంలో చోటి వ్వకపోవడం, రాజ్యాధికారంలో న్యా యమైన వాటా దక్క కపోవడం శోచనీ యమని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పులను వెంటనే సరిదిద్దాలని, ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని, కేబినెట్ విస్తరణలో 4 గురు బీసీలకు స్థానం కల్పించాలని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు,వాటా కోసం నిరంతరం పోరాడుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.



# రైలు బండి బోగిలో పొగలతో నిలిచిన రైలు..

## –ఇబ్బందులు పడ్డ వాహదారులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ –**
సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 4)ఖమ్మం ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం నుంచి డోర్నకల్ వైపు వెళ్తున్న బొగ్గు లోడ్తో వెళ్తున్న గూడ్స్ రైలు బోగిలో పొగలు వచ్చి రైలు గేటు సమీపంలో నిలిపివేసిన ఘటన మంగళవారం కారేపల్లి లో జరిగింది. రైల్వే సిబ్బంది తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం నుంచి డోర్నకల్ వైపు వెళ్తున్న వగ్గులోడుతో ఉన్న గూడ్స్ రైలు ఓ భోగిలో పొగ రావడంతో.. ఇల్లందురోడ్లోని రైల్వే గేట్ వద్ద ఉన్న గేట్ మెన్ గమనించి కారేపల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ కు సమాచారం అందించాడు. స్టేషన్ మాస్టర్ లోకో పైలట్ ను అప్రమత్తం చేయడంతో ఆ రైలు ను పేరుపల్లి రైల్వే గేటు దాటి సిగ్నల్ వద్ద నిలిపివేశారు. సాంకేతిక లోపంతో కారణంగా భోగిలో పొగ వచ్చిందని తెలుసుకున్న రైల్వే అధికారులు దానిని సరిచేశారు. గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైలు ముందు కదిలింది. ఇంటర్నల్ లాక్ సిస్టం కారణంగా ఆరగంట సేపుపేరుపల్లి, ఇల్లందు రైల్వే గేట్లు తెరుచుకోకపోవడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

**SWARNA BHARATHI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (SBIT)**
UGC -Autonomous
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NAAC with A+)
H No. 5-7-200/12, Pakabanda Street, Khammam,TS- 507002

**FACULTY RECRUITMENT**

Applications are invited from the eligible candidates for the position of Professors / Associate Professors / Assistant Professors in the Departments of **CSE, CSE (AI & ML), CSE (Data Science), ECE, EEE, English, Maths, Physics, Chemistry, MCA & MBA.**

**Salary as per AICTE norms, interested candidates can send their resumes to principal@sbit.ac.in. by 15-02-2025.**

**Dr. G. Raja Kumar**, M. Tech., Ph.D., **Principal**
**Sri G. Krishna**, M.Sc., M.Ed., **Chairman**

Place: Khammam
Date: 03-02-2025

# వెల్ఫేర్ బోర్డు ఫలాలు బిల్డింగ్ వర్కర్స్ మాత్రమే పొందాలి

## -మండల కార్మిక శాఖాధికారి శాస్త్రి.

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).**
బిల్డింగ్ వర్కర్స్ కోసం ఏర్పడ్డ వెల్ఫేర్ బోర్డు ఫలాలను బిల్డింగ్ వర్కర్స్ మాత్రమే పొందాలని, అనేకమంది అనర్హులు పొందుతున్నారని కార్మిక మండల శాఖ అధికారి (ఏ ఎల్ వో) శాస్త్రి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక బిల్డింగ్ వర్కర్స్ అడ్డా పై సీఐటీయూ ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఇల్లందు ఏ ఎల్ ఓ శాస్త్రి పాల్గొని మాట్లాడుతూ బిల్డింగు వర్కర్స్ కోసం ఏర్పడ్డ వెల్ఫేర్ బోర్డు ఫలాలను అనేక మంది అనర్హులు ఉపయోగించు కుంటున్నారని అసలైన బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు కార్డు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ కార్డు వల్ల కలిగేఉపయోగాలు పొంద లేక పోతున్నారని ఆయన అన్నారు.ఇప్పటికైనా వెల్ఫేర్ బోర్డు కార్డు లేని వారు వెంటనే కార్డును ఆన్లైన్ ద్వారా పొందాలని సూచించారు. మెస్త్రీలు కార్డు లేని వారిని పనికి తీసుకెళ్ళాక ఏదైనా ప్రమాదం జరిగితే మేస్త్రీ యే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.పనులకు తీసుకెళ్లిన మేస్త్రీ లేబర్ కార్డు ఇప్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు. బిల్డింగు వర్కర్స్ యుటిలిటీ సెంటర్ కు జిల్లా కలెక్టర్ స్థలాన్ని జెకె గ్రంథాలయం ప్రక్కన కేటాయించారని దాని



నిర్మాణ పనులు ఎం ఎల్ సి ఎన్నికల కోడ్ ముగియగానే చేపడతామని తెలిపారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ అడ్డా పై కార్మికులకు బాత్ రూమ్,రెస్టు రూం, డైనింగు హాల్ నిర్మించాలని కలెక్టర్ కు వినతులు ఇచ్చిన ఫలితంగా యుటిలిటీ సెంటర్ మంజూరు చేశారని అది సీఐటీయూ పోరాట ఫలితమే అని అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ కు లేబర్ కార్డు రెన్యువల్ ఐపోతే 30రోజులు గ్రేసు పిరియడ్ ఇవ్వాలని,నెల ముందు నెల రెన్యువల్ గురించి మెసేజ్ డిపార్ట్మెంట్ పంపాలని కోరారు. తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో మన్యం మోహన్ రావు,కామ నాగరాజు,మహమూద్, సత్యనారయణ కోరి, భద్రు, లక్ష్మణ్ పాసి, కటకం రాజయ్య, రవి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ సీఎంఎండి బలరాం నాయక్‌ను కలిసిన ఏఐటీయుసి కేంద్ర నాయకత్వ బృందం

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).**



సింగరేణి కాలరీస్ వ ర్కర్స్ యూనియన్ కేంద్ర ఏఐటీయుసి గుర్తింపు సంఘం నాయకులు మంగళవారం సింగరేణి కాంగ్రెస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారితో సమావేశం నిర్వహించి సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బలరాం నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్ బలరాం నాయక్ స్పందిస్తూ త్వరలో జరగబోయే స్ట్రక్చర్ సమావేశంలో తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను చర్చించి త్వరగతిన పరిష్కరిస్తామని వారు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని ఏఐటీయుసి నాయకత్వ ప్రతినిధి బృంద నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కర్స్ యునియన్ కేంద్ర కమిటీ అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ,జనరల్ సెక్రటరీ కే రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య, కే. వీరభద్రయ్య, వైవి రావు,,ముస్కే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు - వేల గొంతులు భారీ ర్యాలీని విజయవంతం చేయండి

## -ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) -**
ఈనెల 7వ తేదీన ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు భారీ ర్యాలీ ను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగ సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం రామవరం మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో గోడ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరానికి సంబంధించిన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతులో భారీ ర్యాలీని విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ జర్నలిస్టు సోదరులు డప్పులతో హైదరాబాద్ రావాలని పిలుపునిచ్చారు. ఇదే మనకు అంతిమ పోరాటమని దీనిపై ఎవరు అశ్రద్ధ చేద్దున్నారు. ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టే విధంగా, డప్పుకుల మోతతో హైదరాబాద్ దద్దరిల్లే విధంగా



రాజకీయ నాయకుల గుండెల్లో డప్పులు మూతలు మూతలతో భయం పుట్టి వర్గీకరణకును తక్షణమే చేయాలని చేసే విధంగా అందరు తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొయ్యడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా కార్యవర్గ సభ్యులు బరిగెల భూపేష్,ఈ.మొగిలి, సాక్షి శేఖర్, తాండ్ర రాజ్ కుమార్మో, గిలిపాక మురళీకృష్ణ, దూడపాక వికాస్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు.

# దుమ్ముగూడెం ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పొదెం



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -**
దుమ్ముగూడెం మండలంలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి, జాతర మహెూత్సవ రెండవ రోజు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, డిసిసి అధ్యక్షులు, పొదెం వీరయ్య అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో పొదెం వీరయ్యను ఆహ్వానిం చారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో వీరయ్య ను, అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుకు స్వాగతం పలికారు.అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదాలను అంద్జేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాస రావు, బత్తుల. సాం బయ్య, తల్లూరి చిట్టి, బాబు,శీలం రామ్మోహన్ రెడ్డి, వాసిరెడ్డి, సాంబశివరావు, కే. వరుణ్, యడారి ప్రదిప్, శ్యామ్ ఉన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్‌లో మోడల్‌గా 57 డివిజన్

## -కార్పొరేటర్ ముస్తఫా రఫీదా బేగం చొరవ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57 డివిజన్ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుంది. పేదలు , బడుగు బలహీన వర్గాలు ఉండే ఈ కాలనీలో కార్పొరేటర్ మహమ్మద్ ముస్తఫా రఫీదా బేగం చొరవ అభినందనీయం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర మంత్రి ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరావు చొరవ తీసుకొని ఈ డివిజన్ కు నాలుగు కోట్ల రూపాయలు నిధులు ప్రకటించారు. వడ్డెర కాలనీ, వికలాంగుల కాలనీలో డ్రైన్లు, రోడ్లు పనులు కొనసాగుతున్నాయి. గతంలో చిన్న చిన్న మురికి కాలువలు మాత్రమే ఉండేవి. ఫలితంగా వర్షాకాలంలో మురుగునీరు రోడ్లమీద ప్రవహించి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అంతే గాక రోగాల బారిన పడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం డ్రైన్లో ఎటువంటి నీరు నిలవకుండా బాక్స్ డ్రైన్ లను నిర్మించారు.బస్తి దవాఖాన కోసం: మల్లు శివరాం ఆశ్రమం సమీపంలోని సెయింట్ మేరీస్ స్కూల్ పక్కన సుమారు మూడు ఎకరాల స్థలంలో బస్తి దవాఖాన, ప్రభుత్వ హైస్కూల్, సుందరమైన పార్కు కోసం ప్రతిపాదన సిద్ధం చేశారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ ముస్తఫా రఫీదా బేగం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపాదన అమలు చేయాలని ఈ మేరకు మంత్రి జిల్లా కలెక్టర్కు లేఖ అందజేశారు. మిషన్ భగీరథ తో ఇంటింటికి నీరు అందజేసే కార్యక్రమం పూర్తి చేశారు. అంతేగాక కార్పొరేటర్ చొరవ తీసుకొని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి తో మాట్లాడి రూ .50 లక్షలు చొప్పున నిధులను అడిగారు. కాలనీలో వీధిలైట్లు , సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు నిధులు కావాలని ఇద్దరు ఎంపీలను కార్పొరేటర్ అడిగారు. మోడల్ కాలనీ కావాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు.

# డయల్ -100కు 4056 కాల్స్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
సమాజంలో పెరిగి పోయిన నేర ప్రవృత్తి నేపథ్యంలో ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణే ధ్యేయంగా ఏర్పాటు అయిన డయల్ -100 కు జనవరి నెలలో 4056 కాల్స్ వచ్చాయని వీటిపై 57 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని వీటిలో హత్యయత్నం -1, మహిళలపై వేధింపులు-1, దొంగతనాలు-9, సాధారణ ఘాతలు-14, యాక్సిడెంట్లు-11, అనుమానాస్పద మరణాలు 4, ఇతర కేసులు-17 అని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఒక ప్రకటనలో తెలిపారు .కొంతమంది వ్యక్తులు డయల్-100 పై అవగాహన లేకపోవడం వలన ఫేక్ కాల్స్ చేస్తున్నారని అలా చేయవద్దని అత్యవసర పరిస్థితులలో మాత్రమే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ వారి సహాయం అన్ని వేళల్లో 24/7 పొందవచ్చునని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన తప్పుడు తడక

**టిబిజికేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన తప్పుడు తడకలుగా ఉందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి క్యాబినెట్ సమావేశం నిర్వహించడంతోచారిత్రాత్మక ప్రకటన ఉంటుందని,బీసీలకు న్యాయం జరుగుతుందని అనుకున్నామన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసినప్పుడు రేవంత్ రెడ్డి తెలివి ఉన్న వాళ్ళు ఎవరైనా సర్వేలో పాల్గొంటారా అని మాట్లాడారని గుర్తు చేసారు. గతంలో 61 శాతం ఉన్న బీసీలను తప్పుడు లెక్కలతో 56 శాతం అని మాత్రమే అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం జరుగుతుందని, ఎస్సీ ఎస్టీ బీసీ తగ్గారని అగ్ర కులస్తుల పెరిగారని చెప్పడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.అప్పటి సమగ్ర కుటుంబ సర్వేను చేసింది కూడా ప్రభుత్వమేనన్నారు. ఆనాడు సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 51% హిందూ బీసీలు ఉంటే 10% ముస్లిం బీసీలు కలుపుకుంటే 61 శాతం ఉండేవారని, 2014 రాష్ట్రంలో ఉన్న 51 శాతం మంది బీసీలు 2024లో 46 శాతానికి ఎట్లా తగ్గిందని ప్రశ్నించారు. ఆనాడు 2014లో కోటి 85 లక్షల 61 వేల మంది ఉంటే నేడు 2024 ఏట్లా 21 లక్షలు తగ్గి కోటి 64 లక్షలకు కుదించ పడ్డదని,పదేండ్ల తర్వాతా బిసి జనాభా ఏవిధంగా తగ్గుతుందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ సర్వే ను తగలబెట్టమని కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నాయకులు అంటున్నారన్నారు. స్థానిక సంస్థల్లో గెలుపొందాలన్నా దురాశతో ప్రజలకు ఏమీ లబ్ది చేకూర్చకపోయినా ఏదో లబ్ది చేస్తామని ప్రయత్నం చేస్తూ ప్రజల ముందు బొక్క బోర్ల పడటం జరుగుతుందన్నారు. ఇటువంటి రాజకీయ ఎత్తుగడలు చేస్తూ ప్రజల్ని మభ్య పెట్టే వారికి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# పలు రాజకీయ పార్టీల నాయకులతో ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి సమావేశం

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చ**

**ఓటరు జాబితా,పోలింగ్ కేంద్రాలపై అభిప్రాయ సేకరణ**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దగ్గుల కరుణాకర్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ముసాయిదా ఓటరు జాబితా,ఎన్నికల పోలింగ్ కేంద్రాల నమూనాలు రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు.ఓటరు జాబితాలో కొత్త వారి పేర్ల నమోదు,పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అభిప్రాయాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసిరామ్,కార్యాలయం సూపరిండెంట్ తాలూరి రవి,సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి యాసా నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు రొంకటి నరసింహారావు, బిఎస్పి మండల నాయకులు తంబర్ల నరసింహారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

**మండల అధ్యక్ష,కార్యదర్శులుగా లక్ష్మి,ఇందిరా ఎన్నిక**





**జూలూరు పాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మధ్యాహ్నం భోజన కార్మికుల మండల మహాసభల సందర్భంగా జూలూరుపాడు మండల మధ్యాహ్న భోజన కార్మికుల (ఏఐటియుసి) సంఘం కార్యదర్శి,అధ్యక్షులను ఎన్నుకున్నారు. గుండెపుడి గ్రామానికి చెందిన బత్తుల ఇందిరాను కార్యదర్శిగా, మండల అధ్యక్షులుగా జూలూరుపాడు గ్రామానికి చెందిన ముదిగొండ లక్ష్మి ని ఎన్నుకున్నారు. సంఘం 15 మంది కౌన్సిల్ కార్యవర్గ సభ్యులను ఈ కార్యక్రమంలో ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలని సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని, కార్మికులకు అండగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ప్రాతినిధ్య సంఘ స్ట్రక్చర్ కమిటీ సమావేశం జిఎం ఆఫీస్ లో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు. స్ట్రక్చర్ కమిటీలో పొందుపరిచిన అంశాలు.సింగరేణి వ్యాప్తంగా కొత్తగూడెం ఏరియా అత్యధిక ఉత్పత్తి సాధించడం ముఖ్యపాత్ర పోషిస్తున్న సత్తుపల్లి కార్మికుల కొరకు గతంలో మాదిరిగా కొత్తగూడెం నుండి సత్తుపల్లి కి బస్సు సౌకర్యం మేనేజ్మెంట్ ఏర్పాటు చేయాలి. అండర్ గ్రౌండ్ లో ఉన్న జనరల్ మజ్దూర్స్, ఫిట్టర్స్, ఎలక్ట్రిషన్స్ కు సర్ఫేస్ వేకెన్సీ కల్పించి ఫిలప్ చేయాలి. కార్మికుడు వారి కుటుంబ సభ్యులకు హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్ కు రిఫెరల్ కొరకు వస్తే, రిఫరల్ పేపర్స్ మీద సంతకాల కోసం తిరిగి ఇబ్బంది పడుతున్నారు, హాస్పిటల్లోనే డిజిటల్ సిస్టం ద్వారా పంపించే విధంగా చూడాలి. జే.వి.ఆర్, సిహెచ్పి నందు పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్.సి.హెచ్.పి తరహాలో ఇన్సెంటివ్ విధానం అమలు చేయాలి. రామవరంలో పెట్రోల్ బంక్, బ్యాంక్, సూపర్ బజార్లు సత్తుపల్లి, రామవరం, రుద్రంపూర్, గౌతంపూర్ శ్రీ ఇంక్లైన్ ఏరియాలలో ఏర్పాటు చేయాలి, అదే విధంగా సత్తుపల్లి లోని పి.వి.ఎన్, కాలనీ లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి.సమంత సి.ఎస్.పి నందు ఉన్నటువంటి లిఫ్ట్ పనిచేయడం లేదు, మరొక లిఫ్ట్ తో పాటు జేవిఆర్ సి హెచ్ పి లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. కన్వీనియన్స్ వెహికల్స్, మైన్స్, ఓ.సి.పి, డిపార్ట్మెంట్లలో సరిపడినంత వెహికల్స్ లేవు కావున వెహికల్స్ ఏర్పాటు చేయాలి.కిష్టారం ఓ.సి.పి లో ఉన్న కార్మికులకు డస్ట్ అలవెన్స్ తో పాటు రేడియం జాకెట్స్, స్లింగ్స్, వైర్లెస్ సెట్స్, డస్ట్ మాస్క్ ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఏరియాలో ఉన్న మైన్స్,ఓ.సి.పి, డిపార్ట్మెంట్స్ లలో ఖాళీగా ఉన్న వేకెన్సీలను ఫుల్ ఫిల్ చేయాలి. కొత్తగూడెం ఏరియాలో 72 మంది కార్మికులు డబల్ క్వాటర్స్ కలిగి ఉన్నారు, వేల రూపాయలు పీనల్ రెంట్ కట్టలేని స్థితిలో ఉన్నందున వారికి వన్ టైం సెటిల్మెంట్ గా ఒక అవకాశం ఇవ్వాలి. తెలిపిన అంశాలను స్ట్రక్చర్ కమిటీ లో పొందుపరచడం జరిగింది. సమస్యల పై కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సానుకూలంగా స్పందించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన సమస్యలను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే కార్పొరేట్ పరిధిలో పరిష్కరించవలసిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్, జిఎం స్ట్రక్చర్ కమిటీ సభ్యులు ఎండి రజాక్, చెన్నకేశవరావు, నాగార్జున, ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఏజెంట్ పద్మావతి ఖని బి రవీందర్, డీజీఎం(పర్సనల్) బి. శివకేశవరావు, జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, డిజిఎం (ఈ, ఎం) జే వి ఆర్ సి హెచ్ పి కే సోమశేఖర రావు, డిజిఎం (ఐ ఈ డి) ఎన్.యోహాన్, డిజిఎం (ఈ, ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, మెడికల్ సూపరిండెంట్ సార్ ఎం. పరశురాములు, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే దేవదాస్, విజయ సందీప్ పాల్గొన్నారు.

# టీడీపీ పొలిట్ బ్యూరో బక్కని నరసింహులును కలిసిన ఇల్లందు టీడీపీ నాయకులు.



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులును హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇల్లందు నియోజకవర్గం మాజీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు,సీనియర్ నాయకులు కారు నర్సన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యులు బక్కసాని నరసింహులు మాట్లాడుతూ ఇల్లందు లో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేసినందుకు ముద్రగడ వంశీ ని వారి నాయకులను అభినందించారు. పార్టీ ని సంస్థ గతంగా నిర్మాణం చేయాలని తెలుగుదేశం పార్టీ నూతనంగా తీసుకొచ్చిన క్లస్టర్ విధానాలపై కార్యకర్తలకు నాయకులకు అవగాహన కల్పించేందుకు పార్టీని గ్రామ స్థాయి నుండి పార్టీ క్లస్టర్ వీధి విధానాలను పత్రాన్ని అందించారు.నూతన విధానాలతో పార్టీ బలోపేతం చేయాలని వారికి సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల పక్షాన పనిచేయాలని వారికి తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు కార్యకర్తల ను భాగస్వామ్యం చేసి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం ముద్రగడ వంశీ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలతో పార్టీని మరింత బలోపేతం చేస్తానని తన పై నమ్మకం ఉంచి అప్ప జెప్పిన బాధ్యతలను పార్టీ క్యాడర్ అండతో విజయవంతం చేస్తానని తెలిపి నట్లు ఆయన చెప్పారు.

# పేదల పెన్నిధి కాసాని ఐలయ్య



సంతాప సభలో సీపీఎం పార్టీ రాష్ట్ర నేత ఏ జే రమేష్

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) .** పేదల పెన్నిధి, ప్రజల పక్షపాతి ప్రజల మనిషి సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కాసాని ఐలయ్య అని సీపీఎం పార్టీ రాష్ట్ర నేత ఏ జే రమేష్.అన్నారు. మంగళవారం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏలూరి భవన్ లో మునిగంటి లక్ష్మీ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ఈ సభలో సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుఏ జే రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాసాని ఐలయ్య కొత్తగూడెం లో అనేక ప్రాంతాలలో ఇండ్లు లేని పేదవారి కోసం గుడిసెల పోరాటాలు ఉధృతంగా చేసి అనేక చోట్లలో వేలాది మంది పేద ప్రజల తో గుడిసెలు వేయించి అనేక మంది కి ఇళ్ళ స్థలాలు ఇప్పించిన మహనీయుడన్నారు. సుజాతనగర్ గ్రామ పంచాయతీ కి ఆయన, ఆయన సతీమణి లక్ష్మీ సర్పంచ్ గా ఎన్నుకోబడి పని చేశారని తెలిపారు. అనేక వ్యవసాయ కూలీ పోరాటాలు ఉధృతంగా చేసిన మహనీయుడు కాసాని ఐలయ్య అని అన్నారు.అలాంటి మహా నేత కాసాని ఐలయ్య సంతాప సభలు ఈ నెల లో వారం రోజులు జరపాలని సీపీఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నిర్ణయించిందన్నారు.ఈ సభలో పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, ఆలేటి సంధ్య,మాదరవు వెంకటేశ్వర్లు, కే మరియా, కోడెం బోస్,ఎం డి అబ్బాస్, తాళ్లూరి పద్మ, కదారి వెంకటమ్మ,తాండ్ర కాంత,సంతోష, కమల, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ స్కీం పనులను పరిశీలించిన ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ





**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని హేమచంద్రాపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో పీఎం శ్రీ స్కీం కింద అమలు అవుతున్న అదనపు తరగతుల నిర్మాణం, అటల్ టింకరింగ్ ల్యాబ్, గణిత, సైన్స్ , సోషల్ క్లబ్ లను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి అక్కడ పాఠశాల విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదిలో ఏర్పాటు చేయబడిన డిజిటల్ పరికరాలు ఇంట్రాక్టివ్ పానెల్స్, టెలివిజన్లను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణ మొత్తం తిరిగి విద్యార్థులతో ముచ్చటిస్తూ చదువుతోపాటు ఆటపాటలలో మంచి ప్రతిభ కనబరిచి రాబోయే పదో తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఏ సాయి సుజాత, సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల సీనియర్ గణిత ఉపాధ్యాయుడు డి. ఫూల్ సింగ్ పాల్గొన్నారు.

# 6గ్యారంటీల హామి ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెసు

## హామీల అమలుకై ఈనెల 20న చలో హైదరాబాద్

## న్యూడెమోక్రసీ నేతలు సాధినేని, మధు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతు భరోసా రూ 15వేలు ,రైతు కూలీలకు రూ 12వేలు,ఇందిరమ్మ ఇళ్లు,రుణమాఫీ,రేషన్ కార్డులు రైతులకు మద్దతుధర,బోనస్ తదితర రైతాంగ సమస్యల పరిష్కారంతో పాటు కార్మికులు, ప్రజల సమస్యల పరిష్కారంకై అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించిందని ప్రజలను మోసగించిందని జిల్లాలో గోదావరి నుండి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్ల దోపిడీ యదేచ్ఛగా జరుగుతుందని జిల్లాలో ఒక గ్రామానికి కూడా నీళ్ల అందించకుండా ఏజెన్సీ జిల్లాకు తీరని ద్రోహం చేస్తున్నారని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి సాధినేని వెంకటేశ్వర రావు,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధులు విమర్శించారు.ఈనెల 20న ప్రజా సమస్యల పరిష్కారంపై న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో హైదరాబాదులో నిర్వహిస్తున్న భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం రైటర్ బస్తిలోని ఐఎఫ్టియు కార్యాలయంలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సాదినేని వెంకటేశ్వరరావు ఆవునూరి మధులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి సంవత్సరము దాటినప్పటికీ తమ హామీలను అమలు చేయకుండా విస్మరించారని,గత 10 ఏండ్ల కెసిఆర్ పాలనకు భిన్నంగా రేవంత్ రెడ్డి పాలన లేదని నాడు కేసిఆర్ నడిచిన దారిలోనే నేడు రేవంత్ రెడ్డి నడుస్తున్నాడని వారు విమర్శించారు.తమ ఎన్నికల ప్రణాళికలో ఏడవ గ్యారెంటీగా హామీ ఇచ్చిన పౌర హక్కులను ఏమాత్రం అమలు చేయడ%శీ% లేదని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదివాసులపై అప్రకటిత యుద్ధాన్ని చేస్తూ అడవులలో విధ్వంసం సృష్టిస్తూ ఖనిజ సంపదలను,వనరులను కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టేందుకు చేస్తున్న ఆపరేషన్ కలర్ లాంటి యుద్ధాలకు తోడ్పడే విధంగా తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో కరకగూడెం, ములుగు రాష్ట్రంలో బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల ప్రజా ఉద్యమాలకు గురిగావలసి వస్తుందని వారు అన్నారు.ఈ సమావేశంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జే. సీతారామ య్య,అధ్యక్ష కార్యదర్శులు కే. సారంగపాణి, ఏఐకేఎంఎస్ అధ్యక్షులు తుపాకుల నాగేశ్వర రావు ఉమర్ మియా,పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, ఎండి.రాసుద్దీన్, పొడుగు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

## ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు

## కొత్తగూడెం ఏరియాలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు



**కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సును సింగరేణి మెడికల్,హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశు రాములు సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి డాక్టర్ డి .లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ తో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ ను ప్రాథమిక దశలోఉన్నప్పుడు గమనించినట్లయితే వ్యాధిని వ్యాప్తి చెందకుండా నివారించుకోవచ్చని తెలియజేశారు.డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ డే లక్ష్యం ప్రజల్లో అవగాహన పెంచడం తద్వారా క్యాన్సర్ కళంకం తగ్గించడం అన్ని క్యాన్సర్ తో బాధపడుతున్నవారికి మద్దతు ఇవ్వడానికి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంలో అనేక కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలియజేసారు.సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించబడతాయని, కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయని, ఈ కణసమూహాలను 'కంతి' ( టూమర్,) అంటారు. అటువంటి కొన్ని ప్రమాదకరమైన వాటిని కేన్సర్ అని వ్యవహరిస్తారు.ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదు. కేన్సర్ గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'ఆంకాలజీ' అంటారు. క్యాన్సర్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వ్యాధి. క్యాన్సర్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని, మూడింట రెండొంతుల క్యాన్సర్ మరణాలు పేద, మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తున్నాయి.అందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్స అందించడం ద్వారా నయం చేయొచ్చని అన్నారు.ప్రతి ఒక్కరు వారి నిత్య జీవితంలో ఆరోగ్యకరమైన జీవన శైలి విధానాలను పాటించడం ద్వారా క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆహార అలవాట్లు, వ్యాయామం చేస్తూ అధిక బరువును తగ్గించుకొని, పొగాకు వాడకం, మద్యపానన్ని పూర్తిగా మానేసినట్లయితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండొచ్చని హాజరైన ఉద్యోగులకు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (ఎఫ్, ఎ) కే. హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, జికె ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీ రమేష్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, ఇంచార్జ్ సర్వే మధుసూదన్, డాక్టర్ ఎం.పరశురాములు, మెడికల్ సూపర్డెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏం మురళి, సీనియర్ పిఓ, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీయుసిఐ జిల్లా మహాసభ ఆహ్వాన సంఘం ఏర్పాటు

## గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా మహాసభల విజయవంతం కై ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని టియుసిఐ జిల్లా కోశాధికారి పి సతీష్ తెలిపారు.మంగళవారం సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యాలయంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు మధుసూధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహాసభల ఆహ్వాని ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, అధ్యక్షులు గా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సింగరేణి పూర్వాధ్యక్షులు గడిపల్లి కృష్ణ ప్రసాద్ ను ఎన్నుకున్నారు. ఈనెల 16 జరగనున్న టి యు సి ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయనున్న ట్లు నాయకులు తెలిపారు. మహాసభల ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి గా యదుల్లాపురం గోపాలరావు, కోశాధికారిగా పెద్ద బోయిన సతీష్ తో పాటు గౌరవ సలహాదారులుగా అఖిలభారత ఉమ్మడి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, ఇల్లందు ఎక్స్ జెడ్పిటిసి పి ఓ డబ్ల్యు పూర్వ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణలను ఎన్నుకున్నారు. వీరితోపాటు మరికొంతమందిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో చర్చించి కార్మిక వర్గ సమస్యలపై పోరాటాలు తగు నిర్ణయాలు తీసుకుంటుందని. కావున కార్మిక వర్గం అసంఘటిత సంఘటిత కార్మిక వర్గం అంతా కూడా 16వ తారీకు మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ షావలి, ఉపాధ్యక్షులు గోనెల రమేష్,ఎఐపికెయంయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ,ఆర్ యం పి ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పిల్లి ఆనంద్, టియుసిఐ జిల్లా నాయకులు పాయం వెంకన్న,మల్లెల వెంకటేశ్వర్లు, జర్పుల సుందర్, వేల్పుల రమేష్,వేముల గురునాథం,రాయల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీకి యెర్రా కామేష్ రాజీనామా



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు యెర్రా కామేష్ మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 నవంబర్ 12వ తేదీన బీఎస్పీ లో జాయిన్ అయింది మొదలు ప్రతి సంవత్సరం జిల్లా అధ్యక్ష హొదాలో 2020, 2021వ సంవత్సరంలో తనకు నిర్దేశించిన జన కళ్యాణ్ దివస్ డబ్బులను అందజేయడం జరిగింది. 2022, 2023 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హొదాలో తనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీకి నిర్దేశించిన డబ్బులను అందజేయడం జరిగింది. 2023 శాసనసభ ఎన్నికల్లో పార్టీ నుండి పోటీ చేయుటకు అవకాశం కల్పించినందుకు పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఇటీవల ఇచ్చిన జన కళ్యాణ్ దివస్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగతంగా తనకు రూ 5 లక్షలు ప్రతి అసెంబ్లీకి లక్ష చొప్పున రూ 5లక్షలు మొత్తం కలిపి రూ 10 లక్షలను లక్ష్యంగా విధించారని కానీ అ లక్ష్యాన్ని తాను అందజేయలేక పోతున్నందుకు చింతిస్తూ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాని రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ కు పంపినట్టు తెలిపారు.ఇన్ని రోజులు బీఎస్పీలో తనకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.కామేష్తో పాటు జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, వినయ్, సోను, బన్ను తదితరులు బీఎస్పీ పార్టీకి రాజీనామా చేశారు.

## ఖమ్మంలో ఘనంగా నాయి బ్రాహ్మణ సేవ సంఘం నగరం ప్రమాణ స్వీకార మహొత్సవం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ఖమ్మం నగరంలోని మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్ లో నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడిగా యలమ ందల జగదీష్ ప్రధానకార్యదర్శిగా గుండ్లపల్లి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. జగదీశ్ చేత నాయి బ్రాహ్మణ రాష్ట్ర సంఘం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర కార్పొరేటర్లు పలువురు హాజరయ్యారు. పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యుల మధ్య, ఎంతో ఆడంబరంగా నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర కమిటీ సమక్షంలో నాయి బ్రాహ్మణుల సమస్యల కోసం ఓ టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రారంభించారు. నేటి నుండి నాయి బ్రాహ్మణుల సమస్య తన సమస్య అని ఎవరికి ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని జగదీష్ హామీ ఇచ్చారు. తాను నగర అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత నాయి బ్రాహ్మణులకు ఐడి కార్డులు మంజూరు చేశామని అన్నారు. పలువురు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. చావా నారాయణరావు , 10వ డివిజన్ కార్పోరేటర్, ఖమ్మ%శీ శీలంశెట్టి వీరభద్రం , 53వ డివిజన్ కార్పోరేటర్, ఖమ్మం,యం. లింగం నాయీ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నాయీ బ్రాహ్మణ సంఘం ఐక్య వేదిక,గుంజపడుగు హరిప్రసాద్ నాయీ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, నాయీ బ్రాహ్మణ సంఘం ఐక్య వేమానాల కిషన్ నాయీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.తూముల నాగభూషణం నాయీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు.ఆలేటి సత్యనారాయణ నాయీ, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి, నంధ్యాల నర్సింహారావు నాయీ, ఖమ్మం జిల్లా కన్వీనర్ రావులపాటి శ్రీనివాస్ నాయీ , ఖమ్మం జిల్లా నాయకులు, నంధ్యాల రాము నాయీ , గౌరవ అధ్యక్షులు, ఖమ్మం నగర కమిటీ,సూరభి సైదులు నాయీ , గౌరవ అధ్యక్షులు, ఖమ్మం నగర%శీ% తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 లు చెల్లించాలి

**-కాంట్రాక్టర్లకు సముచితమైన రేట్లకు టెండర్లను కేటాయించాలి.**

**-సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ,జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా**

**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్ )-**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వా నించి టెండర్లు వేసి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా డిమాండ్ చేశారు.50 ఆకులతో కూడిన కట్టకు రూ.6లు ప్రభుత్వ ధరగా నిర్ణయించాలన్నారు. కొన్నేండ్లుగా పెండింగులో వున్న బోనస్ ఆకుసేకరణకు ముందే ఆదివాసులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు, అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయి. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్ను పూర్తిచేయడంతో పాటు, కూలీలకు ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయలకు అవకాశం వున్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ కోరుతున్నది.తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసీలు, గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే. తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు వున్నాయి. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలీరేట్లు, ఉల్టా, పల్టా రేట్లు, కల్లెడార్లు, గిర్దావర్ల జీతాలు, లోడింగ్ అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు, స్త్రీ-పురుషలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. శ్రమకు తగ్గట్లుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలి, అమలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తున్నదన్నారు.

## బీసీ కులగణన విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సందర్భంగా జిల్లా ఓ.బి.సి సెల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే బీసీ కులగణన అసెంబ్లీ సాక్షిగా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు , బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రివర్గానికి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మేయర్ పునుకొల్లు నీరజ ముందుగా మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం నిర్వహించని విధంగా కేంద్ర ప్రభుత్వం కనివిని ఎరగని రీతిలో ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన నిర్వహించడం దాన్ని అమలుపరచడం దేశ చరిత్రలో ఇది సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న గౌరవాన్ని ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టడాన్ని బీసీలు మొత్తం హర్షించదగ్గ విషయమని అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన మంత్రి మండలికి ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,కార్పొరేటర్లు రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న, గజ్జల లక్ష్మీ వెంకన్న, కొప్పెర సరితఉపేందర్, పల్లెబోయిన భారతి చంద్రం,చామకూరి వెంకటనారాయణ, నగర ఓ .బి.సి.సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, నగర ఉపాధ్యక్షులు సంపటం నరసింహారావు, హారికా నాయుడు,పర్వత శ్రీనివాస్, బలుసు లక్ష్మి, సందీప్,చింతల ఉపేందర్, భవాని, జ్యోతి, రమాదేవి,పి శ్రీనివాస్,సి.హెచ్ వెంకన్న, బత్తుల వీరబాబు, దొడ్డా రామారావు,జీ.వి.వి.ఎల్ నరసింహారావు, తిరుమలశెట్టి జయప్రకాష్ విష్ణు,కే శివ,హరనాథ్, కృష్ణ, జాని, షేక్ పాషా,కే.శ్రీనివాస్,వి శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి, సుగుణ, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అక్షరాల తోవ 7వ వార్షికోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**-9 న జెడ్పీ మీటింగ్ హాల్‌లో నిర్వహణ**

**-అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన కథల, కవితల పుస్తకం అవిష్కరణ**

**- ముగ్గురు కథా రచయితలకు అక్షరాల తోవ పురస్కారం**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ఈ నెల 9న ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరుగనున్న సుప్రసిద్ధ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఏడో వార్షికోత్సవం వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలోని న్యూఇరా స్కూల్ ప్రాంగణంలో ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఐ.వి రమణారావు మంగళవారం ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెల ుగు రాష్ట్రాల్లో అక్షరాల తోవ సాహిత్య సంస్థ చేస్తున్న సేవ ఎనలే నిదన్నారు.

వర్ధమాన, ఔత్సాహిక కవులను ప్రోత్సహించడం, బాల సాహిత్యాన్ని ప్రోత్సహించేలా పాఠశాలల్లో సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. 7వ వార్షికోత్సవం సభ విజయవంతం కావాలని అభిలాషించారు. అనంతరం అక్షరాల తోవ నిర్వాహ కులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ మాట్లాడుతూ 9న జరిగే వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల, కవితల పోటీల్లో గెలుపొందిన వారి కథలు, కవితలతో రూపొందించిన పుస్తకాన్ని అవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా అందజేసే అక్షరాల తోవ పురస్కారాన్ని కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురికి అందజేయనున్నట్లు తెలిపారు. సాహితీ ప్రియులు, పోషకులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొని వార్షికో త్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## స్వర్ణలత మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన

**-ఆర్యవైశ్య సంఘం నాయకుడు రేగూరి హనుమంతరావు బృందం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని భైరవనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోళ్ళ శ్రీనివాస్ తల్లి స్వర్ణలత అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య సంఘ మండల,జిల్లా నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని కోరారు.మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారు లో మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్,డీసీసీబీ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరిసుబ్రహ్మణ్యం,మాజీ వర్తక సంఘం అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావు, పట్టణ కోశాధికారి తెల్లాకుల అశోక్ స్వర్ణలత తదిత రులు ఉన్నారు.

# విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల్లో ఫలితాల మెరుగుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంటోంది..?

## -గత ఐదేళ్లుగా ఎన్ని జిల్లాలు గుర్తించారు..?, చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలేంటి..?
## -లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
దేశంలో విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల్లో.. మెరుగైన ఫలితాలు సాధించేందుకు, అక్కడ విద్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం లోక్ సభలో ప్రశ్నించారు. ఇంకా.. గత ఐదేళ్ల కాలంలో విద్యాపరంగా వెనుకబడిన ఎన్ని జిల్లాలను గుర్తించారని, తాజా జనాభా లెక్కల ప్రకారం ఆయా జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ నిష్పత్తి ఏ విధంగా ఉందని ఎంపీ ప్రశ్నలు సంధించారు. దీనికి కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. విద్యాపరంగా వెనుకబడిన జిల్లాలు దేశవ్యాప్తంగా 112 ఉన్నాయని.. అందులో తెలంగాణ నుంచి మూడు జిల్లాలు ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం కలవని తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందేలా, విభిన్న విద్యాసామర్థ్యాలు పెంపొందించేలా 2018లో నీతి ఆయోగ్ ద్వారా.. కార్యక్రమాలు చేపట్టామని, 2020 నుంచి సమగ్ర శిక్షా పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా 1,182 రెసిడెన్షియల్ పాంశాలలు, హాస్టళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. వీటిల్లో నాణ్యతను పెంపొందించేందుకు 194 హాస్టళ్లకు రూ. 476.16 కోట్లు ఆమోదించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాల బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలైన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా(కేజీబీవీ)లు ప్రవేశపెట్టినట్లు వివరించారు. దేశవ్యాప్తంగా 5,133 కేజీబీవీ పాఠశాలల్లో ప్రస్తుతం 1.93 లక్షల మంది ఎస్సీ విద్యార్థులు, 1.83 లక్షల ఎస్టీ, 46,858 మంది పేద పిల్లలు, 2.59 లక్షల ఓబీసీ, 28,761 మంది ముస్లిం విద్యార్థులు చదువుతున్నట్లు తెలిపారు. ఇంకా.. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం నేషనల్ మీన్స్, కం మెరిట్ స్కాలర్షిప్ పథకం అమలు చేస్తున్నామని.. ఎంపికైన వారికి ఏడాదికి రూ. 12,000 మంజూరు చేసి విద్యాభివృద్ధికి ప్రోత్సహిస్తున్నామని.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కి కేంద్రమంత్రి వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## -ఎంపీడీవో.యం.యర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం అఖిలపక్ష సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలం లోని మూడు దశలగా నిర్వహించిన ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమంకు స్పందన వచ్చిందని అన్నారు.మొత్తం 32 గ్రామ పంచాయతీలలో 50,103 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మండలం లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యా శాఖాధికారి బీ.చలపతిరావు.చెరుకు అభివృద్ధి మండలి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం -బ్రహ్మయ్య,



మరికంటి రేణుబాబు,బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుదాకర్, సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి.ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్. పసుమర్తి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య,బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని,కడియాల నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శాస్త్రి మృతి...పలువురి సంతాపం.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అర్చకులు కురవి సుబ్రహ్మణ్య శాస్త్రి(52) మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు.ఉదయం నాలుగు గంటలకే నిద్రలేచి ఆలయానికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా గుండె పోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలి పోయారు.గత 20 సంవత్సరముల నుండి జమలాపురం శ్రీ వెంకటే శ్వర స్వామివారి ఆలయం లో జరిగే స్వామి వారి నిత్య కళ్యాణములు, స్వామివారి ఉత్సవాలు తదితర కార్యక్రమాలను సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించే వారు.దేవాదాయశాఖ నుండి 20 వేల రూపాయలు దహన ఖర్చులకు ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు, సిబ్బంది సుబ్రమణ్య శాస్త్రి కుటుంబ సభ్యులకు అందించారు.ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఎంతో దైవచింతనతో నిత్యం స్వామి వారి సేవలు చేస్తూ పలువురికి ఆదర్శంగా ఉండేవారని కొనియాడారు.ఆయన మృతి వార్త తెలియగానే జమలాపురం గ్రామస్తులు, ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి, ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి, ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,అర్చకులు మురళీమోహన శర్మ, వెంకటరమణ,రాజీవ్ శర్మ,రామకృష్ణ శాస్త్రి, రఘురామకృష్ణ శాస్త్రి, సూపర్నెంటెడ్ విజయ కుమారి,సోమయ్య,కృష్ణ ప్రసాద్,వెంకటేశ్వరరావు, శ్రీనివాస రెడ్డి,సాయి,వంశి, మస్తాన్,శోభనాద్రి, సుదర్శన్ తదితరులు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# భీమా నగదు అందించిన సొసైటీ చైర్మన్ అక్కిరెడ్డి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ఎర్రుపాలెం డిసిసిబి బ్రాంచ్ పరిధిలోని పెద్ద గోపవరం పిఎసిఎస్ సంఘం నందు రుణాలు పొంది ఇటీవల అనారోగ్యంతో ముగ్గురు సభ్యులు మృతి చెందారు. మృతి చెందిన సభ్యులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన భీమా నగదు ను వారి కుటుంబ సభ్యులకు మంగళవారం లోని డిసిసిబి బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో అందించారు.షేక్ బాబు మరణించగా వారి కుమారుడు బాజీకి,నంద్రు శ్యాంసుందర్ మృతి చెందగా ఆయన భార్య మాణిక్యకు,శీలం శ్రీనివాసరెడ్డి మృతిచెందగా భార్య లక్ష్మి కి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున మొత్తం1 లక్ష 50వేల రూపాయలు వారి వారి కుటుంబ సభ్యులకు సంఘ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు మేనేజర్ దివ్య, డైరెక్టర్ వేమిరెడ్డి వెంకట రెడ్డి,సూపర్వైజర్ సుధాకర్,సిఈఓ వీరారెడ్డి, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మల యుగంధర్ పుట్టినరోజు శుభాకాంక్షలు

## -తెలియజేసిన రాష్ట్ర ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు



**ఖమ్మం , సూర్య టౌన్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగందర్ జన్మదినం సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నాయకుడంటే తండ్రిలా ఉండాలె అని చిన్నతనం నుంచే ఓ నిర్వచనానికి వచ్చారు అని ఎదిగినా కొద్దీ తండ్రి వ్యవహార దక్షత, ప్రజా సేవ పట్ల తండ్రి అడుగు జాడల్లో నడుస్తూనే తనకంటూ ఓ ప్రత్యేక ముద్రను వేసుకున్నారు అని ఎవరికేమీ ఆపద వచ్చినా నేనున్నాననే అభయాన్నిచ్చి విద్యావంతుడు, సమస్యలపై సత్వరం స్పందించే గుణం యుగేందర్ అని ఆమె అన్నారు

# మానవ అక్రమరవాణా పట్ల అప్రమతంగా ఉండాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మానవ అక్రమరవాణా పట్ల అప్రమతంగా ఉండాలని పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు సూచించారు.మండలం లోని బోదులబండ పాఠశాలలో మంగళవారం స్కోప్ ఆర్డి మై చాయిసెస్ పాండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన' మాట్లాడుతూ...మానవ అక్రమ నానాటికి పెరిగిపోతుందని, నివారించటానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.బాల, బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు కు దూరంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా ను వీలైనంత తక్కువగా వినియోగిస్తే మంచిదని. అన్నారు.పుస్తక పఠనం పై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బోదులబండ వైద్యాధికారి డాక్టర్.గీత,సుజాత, హెచ్చేం నిర్మలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రథసప్తమి కళ్యాణం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న స్వయంభు కరిగిరి శ్రీలక్ష్మీరంగనాథ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం రథసప్తమి సందర్భంగా శ్రీరంగనాథ స్వామి వారి వార్షిక కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు .

ఆలయ అనువంశిక అర్చకులు బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు - శ్రీహిత దంపతులు పట్టువ స్త్రములు సమర్పించగా అర్చకుల వేదమంత్రాల నడుమ శ్రీవైష్ణవ సాం ప్రదాయ పాంచరాత్ర ఆగమానుసారం వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు , ఆచార్య సందీప్ , ఆచార్య శ్రీరామ్ , ప్రసాద్ స్వామి శ్రీవత్సాంకిత్ , భక్తమండలి చైర్మన్ జూలకంటి సతీష్ , మరింగంటి చక్రధర్-మానస , నందూరి విఠల్ - అనురాధ దంపతులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు .

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ సాంకేతిక నిప్పునుడుగా కూరపాటి రాజశేఖర్ ఎంపిక.....



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

హైదరాబాద్ సిఆర్పిఎఫ్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కూరపాటి రాజశేఖర్ 38వ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సాంకేతిక నిప్పునుడిగా భారతదేశ స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీలకు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ ఎంపికవటం శుభపరిణామమని, డెహ్రాడూన్ లో ఈనెల ఎనిమిదో తారీకు నుంచి 12వ తారీకు వరకు జరిగే 38వ జాతీయస్థాయి పోటీలకు సాంకేతిక నిపుణులుగా రాష్ట్రం నుంచి నలుగురు ఎంపికైె దానిలో ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామానికి చెందిన కూరపాటి రాజశేఖర్ ఉండటం చాలా సంతోషకరమైన విషయమని మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు యన్నం పిచ్చిరెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ సీనియర్ పీఈటిలు,పీడీలు నీలం రవికుమార్, కోనా.రమేష్, నంద్రు విజయభాస్కర్,గూడూరు సత్యనారా యణ రెడ్డి, నరాల సాంబశివారెడ్డి, తలపురెడ్డి గోపిరెడ్డి, రాజవరపు శ్రీనివాసరావు,సీనియర్ కబడ్డీ క్రీడాకారులు( అంకమ్మ తల్లి ఆలయ పూజారి)వేమిరెడ్డి వెంకట రెడ్డి, ఏఎస్ఐ బాణాల. నరసింహారావు ,తలపురెడ్డి వెంకటరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకితభావం కృతనిత్యం ఉంటే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా రాష్ట్ర జాతీయ స్థాయిలో తమ నిప్పునతను చాటుకోవచ్చని తెలిపారు,రాజశేఖర్ ఎంతో కృతనిశ్చయముతో విద్యార్థులకు తర్ఫీదునిస్తూ ఎన్నో రాష్ట్ర జాతీయ స్థాయిలలో విద్యార్థులకు తగిన ప్రాధాన్యతిస్తున్న రాజశేఖర్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఎంతో ఆనందదాయకమనీ తెలిపారు. కూర పాట్టి.రాజశేఖర్ ను మిత్రులు,శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు అభినందించారు.

# 30 ఏళ్ల పోరాటం ఫలించింది

**- ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం**

**-తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు**

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి చింతీరాల నాగభూషణం మాదిగ**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందక్రిష్ణ నాయకత్వంలో చేపట్టిన సుదీర్ఘ పోరాటం ఫలించిందని తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ ఆమోదం తెలపడంతో తిరుమలయపాలెం మండల కన్వీనర్ గోవింద సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, మందక్రిష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్‌కట్‌చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి చింతీరాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ గౌరవనీయులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు అలాగే ఫిబ్రవరి 7 తారీఖున జరగబోయే లక్షలాది డప్పులు వేలాది గొంతులతో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొర్రెపాటి దర్గాయ , గంట కృష్ణ మాదిగ, ఆరంపుల లెనిన్ మాదిగ వశపొంగు మల్లయ్య మాదిగ గుగ్గిల అశోక్ మాదిగగోవింద సుధాకర్ టేకుమట్ల బాబు మాదిగ గోవింద వెంకటనారాయణ, గోవింద ఉపేందర్, దారమళ్ళ వెంకటేశ్వర్లు, కన్నెగంటి కళింగం కన్నేకంటి నాగయ్య కిన్నెర వెంకన్న చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మహాజన సంఘం ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం మహాజన సంఘం ఎన్నికలకు మంగళవారం నామినేషన్ల ప్రక్రియ స్వర్ణ భారతి కమ్మ వారి కల్యాణ మండపంలో జరిగింది. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. సంఘ పెద్దల ఆధ్వర్యంలో నియమించబడిన కమ్మ మహా జన సంఘం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గత వారం రోజులుగా సంఘ సభ్యులతో మాట్లాడి కార్యావర్గాన్ని ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నించారు. నామినేషన్ లు వేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.ప్రెసిడెంట్: కొల్లు రఘు సత్యనారాయణ.

**వైస్ ప్రెసిడెంట్:** శ్రీమతి కర్నాటి రమాదేవి ,జనరల్ సెక్రెటరీ :చావా రాము, జాయింట్ సెక్రెటరీ: వజ్జా శ్రీనివాసరావు, ట్రెజరర్ : శ్రీమతి తుళ్లూరి నిర్మల, ఈసీ మెంబర్స్,,)తుమ్మలపల్లి నాగేశ్వరావు,,2)మోత్కూరు సత్యం ,3)శ్రీమతి మేదరమెట్ల స్వరూప రాణి 4)నంబూరి ప్రసాద్ ,5)డాక్టర్ పోతేనేని భూమేశ్వర్ ,6)నల్లమల ఆనంద్ ,7)కోలేటి నవీన్

**కోఆప్షన్ మెంబర్స్** -1) తాళ్లూరి మురళి కృష్ణ ,2) బండి రవికుమార్, నామినేషన్ల కార్యక్రమానికి సంఘం ప్రాథమిక సభ్యులు భారీగా హాజరు



అయ్యారు. కేవలం ఒక సెట్ నామినేషన్ మాత్రమే పడటంతో ఈ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లే. ఎన్నికల అధికారిగా ప్రముఖ న్యాయవాది నల్లమల నవీన్ చైతన్య, సహాయ ఎన్నికల అధికారిగా మాజీ ఎంఆర్వో ఎం సుబ్బయ్య వ్యవహారించారు.

## వైరాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**వైరా టౌన్ (సూర్య న్యూస్):-** భారతీయ జనతా పార్టీ వైరా అర్బన్ మండలం (టౌన్ ) అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో సన్నా చిన్నకారు రైతులకు మరియు చిన్న మధ్య తరగతి ఉద్యోగులకు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలాగా 12 లక్షల లోపు టాక్స్ బెనిఫిట్ ను కలిగిస్తూ వీధి వ్యాపారులకు 10,000 నుండి 30000 రూపాయల వరకు పెంచుతూ కిసాన్ క్రెడిట్ కార్డు లిమిట్ ను 3 లక్షల నుండి 5 లక్షల వరకు పొడిగించి అన్ని వర్గాల ప్రజలకు స్వయం సమృద్ధి కలిగేలా బడ్జెట్ను తీర్చిదిద్దిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ కి సహకరించిన మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు గోపాలకృష్ణ, ఓరర్స శ్రీనివాస్,చింత నిప్పు రామారావు, మాదినేని సత్యనారాయణ, పల్లెపోగు వెంకటేష్ యాదవ్, వాంకుడోత్ శ్రీను నాయక్, మెరుగు ముత్తయ్య, రంగు రమేష్, కూరగాయల దిలీప్, అయ్యప్ప తదితరులు ఈ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు...







**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం 7వ డివిజన్ టేకులపల్లి నందు తుమ్మల అభిమానుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి , స్వీట్లు పంచారు . ఈ కార్యక్రమంలో తుమ్మల అభిమానులు దురిశెట్టి వెంకన్న , మంజర్లపాటి హనుమంత రెడ్డి , జలగం రామ కృష్ణ , రడం సురేష్ గౌడ్ , చిలకల విప్లవ్ కుమార్ , సీతారామరాజు , పొదిల నరేష్ , యరదేశి శ్రీనివాసరావు , జక్కుల శ్రీను , వారా హరికృష్ణ , కొత్తపల్లి రాము , సుభాన్ , గోరింకల కృష్ణ , తంగెళ్లి నాగరాజు , కాట్రాల రవి , పుచ్చకాయల రాంబాబు , దురిశెట్టి రాము , దురిశెట్టి గంగాధర్ , రాయల నాగేశ్వరరావు , గురు బ్రహ్మాచారి , భాష బోయిన ఉపేందర్ , బాచుపల్లి నాగరాజు , కుర్రి రామారావు , రాగం బాబు , జక్కుల రామారావు , వేమల్లె రామకృష్ణ , రెడ్డి , గడ్డం లింగయ్య , కొత్తపల్లి ఉపేందర్ , ధనియాకుల వెంకటేశ్వర్లు , గరిడేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు .